[2010] 1 ఎస్‌సిఆర్ 768

ఆదాయపు పన్ను కమిషనరు, ఢిల్లీ
వర్సెస్
M/s. కెల్వినేటర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(సివిల్ అప్పీల్ నెం.లు.2009-2011/2003)

జనవరి 18, 2010

[న్యాయమూర్తులు: శ్రీ S.H. కపాడియ; అఫ్తాబ్ ఆలం మరియు శ్రీ స్వతంతర్ కుమార్]

*ఆదాయపు పన్ను చట్టము, 1961: సెక్షన్ 147 – తిరిగి మదించుటకు అధికారము – ప్రత్యక్ష పన్నుల (సవరణ) చట్టము, 1987, 1వ ఏప్రిల్, 1989 కన్నా ముందు, అభిప్రాయము నందు మార్పు అన్న దానిపై ఆధారపడి, మదింపు అధికారి యందు పాత మదింపులను తిరిగి తెరుచుటకు నిరంకుశ అధికారాన్ని సంక్రమింపచేసింది – అంటే సెక్షన్ 147 ను ప్రత్యక్ష పన్నుల (సవరణ) చట్టము, 1989, చేర్చిన అనంతరము "అభిప్రాయము నందు మార్పు" అన్న సిద్ధాంతము, 1వ ఏప్రిల్, 1989, నుండి తుడిచివేయబడింది – ప్రత్యక్ష పన్నుల (సవరణ) చట్టము, 1987 – ప్రకటన పత్రము నెంబరు.549, తేదీ: 31వ అక్టోబరు, 1989.*

ప్రస్తుత ఆప్పీలునందు పరిశీలనకై ఉదయించే ప్రశ్న యేమంటే – ప్రత్యక్ష పన్నుల (సవరణ) చట్టం, 1989 ద్వారా ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 147 ను చేర్చిన తరువాత, "అభిప్రాయ మార్పు" అనే భావన 1989 ఏప్రిల్ 1 నుండి పూర్తిగా తొలగించబడిందా లేదా అన్నది.

అప్పీళ్లను కొట్టివేస్తూ, ఈ న్యాయస్థానము

నిర్ణయం: ఏప్రిల్ 1, 1989 అనంతరము తిరిగి తెరుచు అధికారము విస్తృతమైంది. "నమ్ముటకు కారణము" అన్న పదానికి పరిమాణాత్మక విశదీకరణ ఇవ్వవలసిన అవసరముంది, లేనట్లయితే, "అభిప్రాయము నందు మార్పు" అన్నదానిపై ఆధారపడి ఆదాయపు పన్ను చట్టము, 1969 నందలి సెక్షను 147, మదింపు అధికారులకు నిరంకుశమైన అధికారాన్ని సంక్రమింపచేస్తుంది, కానీ వాస్తవంగా అది తిరిగి తెరచుటకు కారణము కాదు. మదింపు అధికారికి పునః పరిశీలన అధికారము లేదు, కానీ అతనికి తిరిగి మదింపు చేసే అధికారము వుంది. కానీ, తిరిగి మదింపు అన్నది కొన్ని ముందస్తు షరతులను నెరవేర్చిన అనంతరము, మరియు "అభిప్రాయ మార్పు"

అన్న సిద్ధాంతము తొలగిస్తే, శాఖ తరపున వాదించినట్లుగా, అప్పుడు, తిరిగి తెరు చుట అన్న మిష పైన పునఃపరిశీలన చేయబడుతుంది. కాబట్టి, 1వ ఏప్రిల్ 1989, అనంతరము మదింపు అధికారి, కొంత ఆదాయము మదింపు నుండి తప్పించబడింది అన్న స్పష్టమైన నిర్ణయమునకు వచ్చినట్లయితే , అతనికి దానిని తిరిగి తెరిచే అధికారము ఉన్నది. అట్టి నమ్మకమును అనుసంధానించుటకు ప్రత్యక్ష కారణాలు కలిగి ఉండాలి. ప్రత్యక్ష పన్నుల శాసనముల (సవరణ) చట్టము, 1987 ప్రకారము పార్లమెంట్ “నమ్ముటకు గల కారణము” అన్న పదములను తొలగించుటయే కాకుండా, చట్టము నందలి 147 సెక్షను నందు “అభిప్రాయము” అన్న పదాన్ని చేర్చింది. అయిన, “నమ్ముటకు గల కారణము” అన్న పదములను తొలగించినా దాని గురుంచి వ్యతిరేకముగా కంపనీలు ప్రతినిధ్య నివేదికలు చేసినమీదట, పార్లమెంట్, అట్టి దానిని తొలగించి “నమ్ముటకు గల కారణము” అన్న పదాన్ని తిరిగి ప్రవేశపెట్టింది, మరియు, “అభిప్రాయము” అన్న పదాన్ని, అట్టి పదము మదింపు అధికారులకు నిరంకుశమైన అధికారము సంక్రమింపచేస్తుంది అన్న కారణము చేత, ఆ పదాన్ని తొలగించింది. ప్రకటన పత్రము నెంబరు 549 తేదీ:1వ అక్టోబరు,1989, నుండి సెక్షను 147 నుండి “నమ్ముటకు గల కారణము” అన్న పదాన్ని తీసివేయుట వలన, అది మదింపు అధికారులకు, “అభిప్రాయము మారింది” అన్న మాట పైన, పాత మదింపులను తిరిగి తెరుచుటకు నిరంకుశ అధికారాన్ని సంక్రమింప చేస్తుంది. సవరణ చట్టము, 1989, తిరిగి “నమ్ముటకు గల కారణము” తిరిగి చేర్చుటకై, సెక్షను 147 ను తిరిగి సవరించి దాని స్థానము నందు “అతని అభిప్రాయమునకు” గల కారణములను, వ్రాతపూర్వకముగా నమోదు చేయవలెను” అన్న పదములను చేర్చింది. అయితే సెక్షను 147 నందు గల మిగతా నిబంధనలు అలాగుననే ఉంచినారు. [పేరా 6] [772-C-H; 773-A-E]

సివిల్ అప్పీలు అధికార పరిధి: సివిల్ అప్పీలు నెం.లు 2009-2011/2003.

ఢిల్లీ హైకోర్టు, న్యూఢిల్లీలో, I.T.C. నెం.4/2000 లో 19.04.2002 నాటి తీర్పు మరియు I.T.A. నెం.81/2000 లో 15.05.2002 నాటి తీర్పు ఆధారంగా ఇచ్చిన న్యాయ తీర్పు మరియు ఉత్తర్వు నుండి సివిల్ అప్పీలు నెం.2520/2008 తో కలిపి.

శ్రీ అరిజిత్ ప్రసాద్, శ్రీ కునాల్ బహ్రీ, శ్రీ బలరామ్ దాస్, అప్పీలుదారు తరపున.

శ్రీ కవిత ఝా, శ్రీ భార్గవ V. దేసాయి, శ్రీ రాహుల్ గుప్తా, శ్రీ నిఖిల్ శర్మ, ప్రతివాదుల తరపున.

న్యాయస్థానము యొక్క తీర్పు న్యాయమూర్తి – శ్రీ S.H. కపాడియా చే వెలువరించబడినది.

1. ఇరువైపుల న్యాయవాదుల వాదనలను అలకించడమైనది.

2. ఇచ్చట ఈ పౌర నివేదికల దొంతర యందు నిశ్చయించుటకై ఉత్పన్నమయ్యే చిన్న ప్రశ్న యేమంటే – 1వ ఏప్రిల్, 1989 నుండి అంటే, ఆదాయపు పన్ను చట్టము, 1961 (సక్షిప్తంగా "చట్టము") నందలి 147 సెక్షనును ప్రత్యక్ష పన్నుల శాసనముల (సవరణ) చట్టము, 1989 బదులుగా చేర్చిన అనంతరము "అభిప్రాయ మార్పు" అను సిద్ధాంతము నశించిపోతుందా?

3. ఈ ప్రశ్నకు సమాధానమిచ్చుటకై ఆదాయపు పన్ను చట్టము, 1961 (సంక్షిప్తంగా "చట్టము") నందలి సెక్షను 147 చెందిన మార్పులను ఇచ్చట పేర్కొనవలసి వున్నది. ప్రత్యక్ష పన్నుల శాసనముల (సవరణ) చట్టము, 1987 కన్నా ముందు, సెక్షను 147 ఈ క్రింది విధంగా చదువబడుతుంది:

"నిర్ధారణ నుండి ఆదాయము తప్పించుకొనుట"

147: ఒక వేళ ----

[a] ఆదాయపు పన్ను అధికారి ఏ కారణము చేతనైన మదింపుదారుడు, ఏదైనా మదింపు సంవత్సరమునకు సెక్షన్ 139 ప్రకారము ఆదాయపు పన్ను అధికారికి రిటర్న్ దాఖలు చేయునప్పుడు ఏదేని కారణము చేత లోపము కానీ వైఫల్యము కానీ ఉన్నదని, నమ్ముటకు కారణము ఉన్నదని నమ్మినప్పుడు లేదా ఆ సంవత్సరము మదింపునకు పూర్తిగా లేదా వాస్తవంగా అవసరమైనంత వాస్తవమైన సమాచారామాన్ని లేదా పన్ను వసూలు చేయదగినంత ఆదాయము ఆ మదింపు సంవత్సరమునకు తప్పించబడిందని నమ్మినపుడు; లేదా

[b] అయినప్పటికి నిబంధన యందు ఉదహరించిన విధంగా లోపము కానీ విఫలము కానీ లేదన్నపుడు;

(a) మదింపుదారుడి వైపు, ఆదాయపు పన్ను అధికారి తన వద్ద వున్న సమాచార ఫలితంగా ఏదైనా సంవత్సరములో మదింపు చేయవలసిన ఆదాయము దాచబడిందని నమ్ముటకు కారణము వున్నప్పుడు సెక్షను 148 నుండి 158 నందలి నిబంధనలకు లోబడి, అతను అట్టి ఆదాయాన్ని మదింపు చేయవచ్చు లేదా తిరిగి మదింపు చేయవచ్చు లేదా నష్టాన్ని లేదా తరుగుదల తగ్గింపును తిరిగి గణించవచ్చు, ఏది అయితే అది, అట్టి సంబంధిత సంవత్సరాలకు

తిరిగి మదింపు చేయవచ్చు (ఇక ముందు సెక్షన్లు 148 నుండి 153 ను సంబధిత మదింపు సంవత్సరముగా సూచిస్తారు).

4. ప్రత్యక్ష పన్నుల శాసనముల (సవరణ) చట్టము, 1987, చట్టము చేయుటకు ముందు, అంటే 1వ ఏప్రిల్, 1989 కు ముందు, సెక్షన్ 147 ఈ క్రింది విధంగా చదువబడుతుంది.

147. ఆదాయము తప్పించుకొనే అంచనా—పన్ను విధించదగిన ఏదైనా ఆదాయం, మదింపుదారు విషయంలో, ఏదైనా అసెస్‌మెంట్ సంవత్సరానికి అసెస్‌మెంట్ నుండి తప్పించుకున్నట్లయితే, అసెస్సింగ్ అధికారి, సెక్షన్లు 148 నుండి 153 నిబంధనలకు లోబడి, అటువంటి ఆదాయాన్ని అంచనా వేయవచ్చు లేదా తిరిగి అంచనా వేయవచ్చు లేదా నష్టాన్ని లేదా తరుగుదల భత్యాన్ని తిరిగి లెక్కించవచ్చు. లేదా అటువంటి మదింపు సంవత్సరానికి ఏదైనా ఇతర భత్యం లేదా తగ్గింపు (ఇకపై ఈ విభాగంలో మరియు సెక్షన్లు 148 నుండి 153 వరకు తర్వాత పేర్కొన్న సంబంధిత అంచనా సంవత్సరం అని సూచించబడినది).

5. 1989 నాటి సవరణ చట్టము తరువాత సెక్షను ఈ క్రింది విధంగా చదువబడుతుంది:

"మదింపు నుండి తప్పించుకునే ఆదాయము:"

147. ఆదాయపు తప్పించుకొనే అంచనా—పన్ను విధించదగిన ఏదైనా ఆదాయం, మదింపుదారు విషయంలో, సందర్భానుసారంగా, ఏదైనా మదింపు సంవత్సరానికి మదింపు నుండి తప్పించుకున్నట్లయితే, మదింపు అధికారి, సెక్షన్లు 148 నుండి 153 నిబంధనలకు లోబడి, అటువంటి ఆదాయాన్ని అంచనా వేయవచ్చు, మరియు ఆదాయము ఏదైనా పన్ను విధించ తగిన ఆదాయము ఏదైనా తప్పి పోయిందా మరియు తదుపరి ఈ సెక్షను ప్రకారము కార్యవర్తనములలో, తదుపరి తన దృష్టికి ఒచ్చిందో లేదా నష్టాన్ని కానీ తరుగుదలను కానీ లేదా ఇంకా ఏవైనా తగ్గింపులను సంబంధిత అంచనా సంవత్సరం కొరకు తిరిగి గణించవచ్చు, (ఇకపై ఈ విభాగంలో మరియు సెక్షన్లు 148 నుండి 153 వరకు సంబంధిత అంచనా సంవత్సరంగా సూచించబడింది).

6. పైన చూపిన విధంగా చట్టము యొక్క సెక్షన్ 147లో చేయబడిన మార్పులను చదివిన అనంతరము, ప్రత్యక్ష పన్ను శాసనముల (సవరణ) చట్టము, 1987, మేము గమనించినది ఏమంటే, పైన చూపబడిన రెండు షరతుల ప్రకారము తిరిగి తెరువవచ్చును మరియు ఆ షరతులను

నెరవేర్చిన అనంతరము మాత్రమే, పాత మదుపును చేయుటకు మదింపు అధికారిపై అధికార పరిధి సంక్రమించబడుతుంది, కానీ చట్టము నందలి సెక్షను 147 (1వ ఏప్రిల్, 1989) నుండి వారు దానికి వీడ్కోలు పలికినారు, మరియు ఒక్క షరతు – ఎచ్చటనైతే మదింపు అధికా మదింపు నుండి ఆదాయము తప్పించుకొనబడింది అని నమ్మోతాడో, అప్పుడు అతని పైన మదింపును తిరిగి తెరచుటకు అధికార పరిధి సంక్రమించబడుతుంది. కావున, **1వ ఏప్రిల్, 1989** అనంతరము తిరిగి తెరుచు అధికారము విస్తృతమైంది. "నమ్ముటకు కారణము" అన్న పదానికి పరిమాణాత్మక విశదీకరణ ఇవ్వవలసిన అవసరముంది, లేనట్లయితే, "అభిప్రాయము నందు మార్పు" అన్నదానిపై ఆధారపడి ఆదాయపు పన్ను చట్టము, 1969 నందలి సెక్షను 147, మదింపు అధికారులకు నిరంకుశమైన అధికారాన్ని సంక్రమింపచేస్తుంది, కానీ వాస్తవంగా అది తిరిగి తెరచుటకు కారణము కాదు. "పునఃసమీక్ష అధికారము" మరియు "తిరిగి మదింపు అధికారము" అన్న పదముల మధ్య సిద్ధాంత పరమైన తేడాను మేము యెల్లప్పుడు మా దృష్టియందు ఉంచుకొనవలెను. మధింపు అధికారికి పునఃసమీక్ష అధికారము లేదు; కానీ అతనికి తిరిగి మదించే అధికారము ఉంది. కానీ, తిరిగి మదింపు అన్నది కొన్ని ముందస్థు షరతులను నెరవేర్చిన అనంతరము, మరియు "అభిప్రాయ మార్పు" అన్న సిద్ధాంతము తొలగిస్తే, శాఖ తరపున వాదించినట్లుగా, అప్పుడు, తిరిగి తెరుచుట అన్న మిష పైన పునఃపరిశీలన చేయబడుతుంది. "అబిప్రాయ మార్పు" అన్నదాన్ని, మదింపు అధికారి యొక్క అధికారాన్ని దుర్వినియోగపరచకుండా ఉండుటకు సిద్ధాంతమునందు ఒక అడ్డుకట్టగా అంతర్లీనమై ఉన్నదని భావించాలి. పైన తెలిపిన విధంగా మా అభిప్రాయములకు సెక్షను 147 కు చేయబడిన మార్పులు బలము చేకూర్చబడుతాయి. ప్రత్యక్ష పన్నుల శాసనముల (సవరణ) చట్టము, 1987 ప్రకారము పార్లమెంట్ "నమ్ముటకు గల కారణము" అన్న పదములను తొలగించుటయే కాకుండా, చట్టమునందలి 147 సెక్షను నందు "అభిప్రాయము" అన్న పదాన్ని చేర్చింది. అయిన, "నమ్ముటకు గల కారణము" అన్న పదములను తొలగించినా దాని గురుంచి వ్యతికేరేకముగా కంపనీలు ప్రతినిధ్య నివేదికలు చేసిన మీదట, పార్లమెంట్, అట్టి తొలగించబడిన "నమ్ముటకు గల కారణము" అన్న పదాన్ని తిరిగి ప్రవేశపెట్టింది, మరియు, "అభిప్రాయము" అన్న పదాన్ని, అట్టి పదము మదింపు అధికారులకు నిరంకుశమైన అధికారము సంక్రమింపచేస్తుంది అన్న కారణము చేత, ఆ పదాన్ని తొలగించింది. మేము ఈ క్రింద ప్రకటన నెంబరు:549 తేదీ: 31వ అక్టోబరు, 1989, నందలి సంబంధిత భాగము ఉల్లేఖించుతున్నాము, అది ఈ క్రింది విధంగా వుంది.

> "7.2 సవరణ చట్టము, 1989 ద్వారా సెక్షను 147 నందు "నమ్ముటకు గల కారణము" అన్న పదమును, సవరించుట ద్వారా తిరిగి చేర్చబడింది. "నమ్ముటకు గల కారణము" అన్న

పదమును సెక్షను 147 నుండి తొలగించుటకు మరియు మదింపు అధికారి "అభిప్రాయము" అన్న పదమును చేర్చుటకు లెక్కలేనన్ని ప్రాతి ద్య పత్రములు ముట్టినవి. "నమ్ముటకు గల కారణము" అన్న పదము, పూర్వమే లెక్కలేనన్ని న్యాయస్థానముల ఆదేశములందు విశదీకరించుట జరిగి శాశ్వత పరుచబడింది మరియు సెక్షన్ 147 నుండి ఆ పదమును తొలగించుట మదింపు అధికారికి, తన యొక్క అభిప్రాయము మారినంత మాత్రము చేత, అది అతనికి నిరంకుశమైన అధికారాన్ని సంక్రమింపచేస్తుంది. ఈ భయాన్ని తొలగించుటకు "అని ఆతని అభిప్రాయము అన్న దానిని వ్రాతపూర్వకంగా అట్టి కారణాలను అతను నమోదు చేయవలెను" అన్న పదములకు ప్రత్యామ్నాయంగా "నమ్ముటకు గల కారణము ఉండుట చేత"ను తిరిగి చేర్చుటకు, సవరణ చట్టము, 1989 ద్వారా సెక్షన్ 147 తిరిగి సవరించబడింది. అయినప్పటికి, సెక్షన్ 147 యొక్క నియమాలు యధాతథంగా ఉంచబడినవి."

పైన వివరించిన కారణముల చేత, శాఖ చేత నివేదించబడిన ఈ అప్పిళ్ళ యందు మాకు యోగ్యత కనిపించుట లేదు, కావున అవి, ఖర్చుల గురుంచి ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా, కొట్టివేయడమైనది.

అప్పీళ్లు కొట్టివేయడమైనది.

అనువదించబడిన ఆంగ్ల పుటలు: 6

సంబంధిత తెలుగు పుటలు: 8

ఆనువాదకుడు: సత్యనారాయణ బివి.